మహబూబ్‌నగర్
వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



# అల్లా దీవెనలతో శుభాలు కలగాలి

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి
- మహబూబ్‌నగర్‌లో ఘనంగా రంజాన్ వేడుకలు
- పాల్గొన్న సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు చల్లా వంశీచంద్‌రెడ్డి



ఈద్గా వద్ద ముస్లిం సోదరుల ప్రార్థనలు

**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 31, ప్రభాతవార్త:** అల్లా దీవెనలతో అందరికీ సకల శుభాలు కలగాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆకాంక్షించారు. రంజాన్ పండుగను పురస్కరించుకుని మహబూబ్ నగర్ పట్టణంలోని ఈద్గా దగ్గర ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముస్లిం సోదరులను కలిసి వారికి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణ, ధార్మిక చింతన రంజాన్ మాసం విశిష్టత అని, మనిషిలోని చెడు భావాన్ని, అధర్మాన్ని , ద్వేషాలను రూపుమాపే గొప్ప పండగ రంజాన్ అని ఆయన తెలిపారు. అల్లా చూపిన మార్గంలో నడవాలని అల్లా చల్లని దీవెనలు మనందరిపై ఉండాలని ఆయన మనస్ఫూర్తిగా కోరారు.



కొత్వాల్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే యెన్నం

రంజాన్ పండగ ఎంతో పవిత్రమైన పండగ అని మతసామరస్యానికి, సహృద్భావానికి, సర్వ మానవ సమానత్వానికి, కరుణకు, దాతృత్వానికి ప్రతీక రంజాన్ పండుగ అని ఆయన తెలిపారు. అదేవిధంగా మయూరి నర్సరీ వద్ద అహిలే అద్దీస్ ఈద్గా వద్ద జరిగిన రంజాన్ ప్రత్యేక ప్రార్థనలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఇసా అమోది, నియమతుల్లా, సైఫ్ జియాయుద్దిన్, షయకత్ హుస్సేన్, నూర్ మక్సూద్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు, మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్ రెడ్డి, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, టి పిసిసి ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, వినోద్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షులు ఎన్ పి వెంకటేష్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మిథున్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, సిరాజ్ ఖాద్రీ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, మీడియా కన్వీనర్ సిజె బెనహర్, అవేజ్, ఏర్పుల నాగరాజు మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.



రంజాన్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే యెన్నం, చల్లా వంశీచంద్‌రెడ్డి, నాయకులు

## ఘనంగా ఈద్ ఉల్ ఫితర్ వేడుకలు

**అలంపూర్, మార్చి 31 ప్రభాతవార్త :** అలంపూర్ నియోజకవర్గ వ్యాప్తంగా పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. మసీద్ ల్లో ప్రత్యేక ప్రార్థనల్లో ముస్లిం సోదరులు పాల్గొన్నారు. ఒకరిని ఒకరు ఆలింగనం చేసుకొని ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు ఉండవల్లి మండలం తమ స్వగ్రామమైన పుల్లూరులో రంజాన్ వేడుకల్లో పాల్గొన్నారు. ముస్లిం సోదరులు శుభాకాంక్షలు తెలిపారు. కులమతాలకు అతీతంగా ప్రజలందరూ సుఖ సంతషాలతో ఉండాలని అన్నారు.



రంజాన్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

## అల్లా ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

**గద్వాల,మార్చి 31 ప్రభాతవార్త :** అల్లా ఆశీస్సులతో ప్రజలందరు సుభిక్షంగా ఉండాలని గద్వాల ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి అన్నారు. ముస్లింలు నెల రోజుల పాటు మండు వేసవిలో 14 గంటల పాటు కఠోరమైన ఉపవాస దీక్షలు, ప్రత్యేక ప్రార్థనలు చేయడం సమాజానికి, ప్రజలకు మెలు చేస్తాయని ఎమ్మెల్యే అన్నారు. గద్వాల జిల్లా కేంద్రంలోని రాఘవేంద్ర కాలనీ సమీపంలో ఈద్గా వద్ద రంజాన్ పండుగ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక ప్రార్థన కార్యక్రమంలో గద్వాలశాసనసభ్యుడు బండ్లకృష్ణమోహన్‌రెడ్డి పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ పర్వదినం శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మైనార్టీ సోదరులు, కార్యకర్తల ఇంటికి వెళ్లి తేనేటి విందులో స్వీకరించారు. ఈఏడాది సకాలంలో వర్షాలు పుష్కలంగా కురిసి పంటలు బాగా పండాలని, మంచి గిట్టుబాటు ధరలు రావాలి అన్ని వర్గాల ప్రజలు వ్యాపార సంస్థలు దినదిన అభివృద్ధి చెందాలి ప్రజలందరికీ ఆరారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో నిండు నూరేళ్ల జీవించాలని మనస్ఫూర్తిగా ఆ అల్లాను ప్రార్థించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని అల్లా దయ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, నాయకులు కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే

## మతసామరస్యానికి ప్రతీకగా పండుగలు నిర్వహించుకోవాలి

**కల్వకుర్తి, మార్చి 31, ప్రభాతవార్త:** మతసామరస్యానికి ప్రతీకగా పండుగలు నిర్వహించుకోవాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. కల్వకుర్తి మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో సోమవారం ముస్లిం సోదరులు రంజాన్ పర్వదిన వేడుకలను అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకున్నారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఈద్గాల్లో ముస్లిం సోదరులు ఈదు ఉల్ ఫితర్ ప్రత్యేక నమాజ్‌ను గావించారు. కల్వకుర్తి పట్టణంలోని ముస్లిం సోదరులకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్, మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్‌లు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పవిత్ర ఖురాన్ అవతరించిన రంజాన్ మాసంలో ఉపవాసాలు ఉంటూ పేదల కష్టాలు తెలుసుకొని సహాయం చేస్తూ ఖురాన్ బోధనలు పాటిస్తూ ఎంతో అంకుటితో దీక్షతో అధ్యాత్మిక వాతావరణంలో రంజాన్ పండుగను నిర్వహించుకోవడం ఎంతో గొప్ప విషయమన్నారు. పవిత్ర ఆరాధనలకు, ధార్మిక చింతనకు, దైవభీతికి, క్రమశిక్షణకు, దయదాన గుణం పెంచుతూ దాతృత్వానికి రంజాన్ నెల తార్కాణంగా నిలుస్తుందన్నారు. ధనిక, పేద తేడా లేకుండా చిన్న పెద్ద వ్యత్యాసం లేకుండా అంత సమానమేనని భావిస్తూ సర్వ మానవళి సమానత్వం, దాన గుణం పెంచుతూ, శాంతి సౌభాతృత్వం చాటుతో రంజాన్ మాసం ఎంతో ప్రత్యేకత చాటుతుందన్నారు. ప్రతి ఒక్కరు కుల, మత బేదాలు లేకుండా శాంతియుత వాతావరణంలో పండుగలు నిర్వహించుకొని శాంతిని నెలకొల్పలాన్నారు. రంజాన్ పండుగతో ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని వారు అకాంక్షించారు. అదే విధంగా పట్టణంలోని పలువురు ముస్లిం సోదరుల ఇండ్లలో ఏర్పాటు చేసిన తేనేటి విందు కార్యక్రమంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్‌లు పాల్గొని ముస్లిం సోదరులకు, వారి కుటుంబ సభ్యులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుదర్శన్‌రెడ్డి, నాయకులు కాయితీ విజయ్‌కుమార్‌రెడి , శ్రీకాంత్‌రెడ్డి, మిర్యాల శ్రీనివాస్‌రెడ్డి, చంద్రకాంత్‌రెడ్డి, ముస్లిం సోదరులు తదితరులు ఉన్నారు.



ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే

## పూలే - అంబేద్కర్ జాతర పోస్టర్ ఆవిష్కరణ

**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 31, ప్రభాతవార్త:** ఏప్రిల్ 27 న మహబూబ్‌నగర్ పట్టణంలోని ఎంబిసి మైదానంలో నిర్వహించనున్న పూలే అంబేద్కర్ జాతర పోస్టర్‌ను ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారు. మహబూబ్ నగర్ పట్టణంలోని అంబేద్కర్ కళాభవన్‌లో పూలే అంబేద్కర్ జాతర పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని పూలె అంబేద్కర్ జాతర పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పూలే అంబేద్కర్ జాతర విజయవంతం కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బోయపల్లి నర్సింహులు, వేంకట స్వామి, సామేల్, సిరసనోళ్ళ బాలరాజు, గువ్వ లక్ష్మణ్, యాదగిరి నాయక్, జంగయ్య, మాసయ్య, ఆది విష్ణు, విద్యావతి, బాబమ్మ, నర్సింహులు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే యెన్నం

## మత సామరస్యానికి ప్రతీక రంజాన్

- సోదర భావాన్ని పెంపొందించేలా ఇఫ్తార్ విందు దోహదం చేస్తుంది
- కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ముస్లింలకు పెద్దపీట వేస్తుంది
- రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డా. జిల్లెల చిన్నారెడ్డి

**వనపర్తి ప్రతినిధి, మార్చి 31 ప్రభాతవార్త:** రంజాన్ ఒక పవిత్రమైన పండుగ అని, మానవ సేవ చేయాలన్న సందేశాన్ని మానవాళికి అందించే పండుగ అని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి తెలిపారు. రంజాన్ మాసంలో ప్రార్థనలు, ఉపవాసం క్రమశిక్షణను ఆధ్యాత్మికతను పెంపొందిస్తుందని ఈద్ ఉల్ ఫితర్ సందర్భంగా ముస్లింలు తమ పవిత్ర ప్రార్థనలతో అల్లా దీవెనలు పొందాలని అన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేయడం తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని రంగాల్లోనూ తెలంగాణలో పురోగమించేలా దేశంలోనే ఉత్తమ రాష్ట్రంగా ఆవిర్భవించాలని కోరుతూ పవిత్ర రంజాన్ పర్వదినం రోజున ప్రత్యేకంగా ప్రార్థనలు చేయాలని చిన్నారెడ్డి ముస్లిం సోదరులకు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి కమ్మర్ మియా, జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు సమద్ మియా, జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు కోట్ల రవి, వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీమాజీ అధ్యక్షుడు అడ్వకేట్ కిరణ్ ,వనపర్తి పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు యాదవ్, యూత్ కాంగ్రెస్ నాయకులు రాగి అక్షయ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఏఐపిసి అధ్యక్షుడు నాగార్జున, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు, వనపర్తి పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు అనిష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాగి వేణు ,మణిగిల్ల బాల్ రాజు, వేనా చారి, వెంకటేశ్వర్ రెడ్డి, చీర్ల జనార్ధన్, ఆసిఫ్, అబ్దుల్లా, నందిమల్ల సందీప్, జానంపేట నాగరాజు, ముస్లిం సోదరులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ముస్లిం సోదరులతో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి

## పన్ను వసూలులో రాష్ట్రంలోనే నాలుగో స్థానంలో ఐజ పురపాలక

**అయిజ, మార్చి 31 ప్రభాతవార్త :** ఇంటి పన్ను వసూలులో అయిజ పురపాలక సంఘం రాష్ట్రంలోనే నాలుగు స్థానం సాధించి 15 ఆర్థిక సంఘం నిధులకు అర్హత లభించిదని కమిషనర్ సిహెచ్ సైదులు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం పురపాలక సిబ్బందికి అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పురపాలక సంఘం ఏర్పడిన నాటి నుండి ఇప్పటి వరకు ఎన్నడు లేనంతగా ఈ సంవత్సరం ఆస్తి పన్నులు 95 శాతం వసూలు చేశామని తెలిపారు. మొత్తంగా(1.82 కోట్లు) ఒక కోటి ఎనబై రెండు లక్షల రూపాయల డిమాండ్ ఉండగా(1.62 కోట్లు) ఒక కోటి అరవై రెండు లక్షల రూపాయలు వసూలు చేయడం - మిగతా4లో..




## కన్వేయర్ బెల్ట్ పునరుద్ధరణ వేగవంతం

- నిరంతరంగా సహాయక చర్యలు..- ఎప్పటికప్పడు సమీక్షిస్తున్న ప్రత్యేకాధికారి శివశంకర్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి,మార్చి31, ప్రభాతవార్త :** సొరంగంలో నీటి ఊటను తొలగిస్తూ స్టీలను కత్తిరించి లోకో ట్రైన్ ద్వారా బయటికి తరలిస్తూ నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంపై రెస్క్యూ బృందాలు నిరంతరంగా శ్రమిస్తున్నాయి. ఎస్ఎల్‌బిసి టన్నెల్ ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి సోమవారం ఎస్ఎల్‌బిసి,టన్నెల్‌లో కొనసాగుతున్న సహాయక చర్యలపై సహాయక బృందాల ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎస్ఎల్‌బీసీ సొరంగంలో జరిగిన ప్రమాద ప్రదేశంలో నిరంతరాయంగా సహాయక చర్యలు కొనసాగుతున్నట్లు,కన్వేయర్ బెల్ట్ పునరుద్ధరణను వేగవంతం చేసి, సహాయక చర్యలను మరింత సమర్థవంతంగా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. సమీక్ష సమావేశంలో ఉన్నత అధికారులతో ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సహాయక చర్యలను నిరంతరం పర్యవేక్షిస్తున్నదని ,ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, హైడ్రా,సింగరేణి మైన్స్ రెస్క్యూ, దక్షిణ మధ్య రైల్వే బృందాలు ప్రతికూల పరిస్థితుల్లోను 24 గంటల పాటు శ్రమిస్తున్నరని వివరించారు. సహాయక బృందాలు, మరియు నిపుణులు సమన్వయంతో పనిచేస్తూ, మైనింగ్ ప్రమాదాల్లో నిష్ణాతులైన వారి సేవలను వినియోగించుకుంటూ, వారి సలహాలు సూచనలు తీసుకుంటూ సహాయక చర్యలు చేపడుతున్నట్లు ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి, తెలియజేశారు. ప్రస్తుతం టన్నెల్‌లో కన్వేయర్ బెల్ట్ ను 13630 మీటర్ల నుండి 13730 వరకు(వంద మీటర్లు) పునరుద్ధరిస్తున్నట్లు తద్వారా టన్నెల్ లోపల ఎస్కవేటర్ల సహాయంతో సొరంగం లోపల ఉన్న మట్టిని బయటికి తరలించడానికి పనులను కొనసాగిస్తున్నట్లు తెలియజేశారు. సొరంగంలో కొనసాగుతున్న సహాయక చర్యలో దక్షిణ మధ్య రైల్వే సిబ్బంది టన్నెల్లోపల సహాయక చర్యలకు అడ్డంకిగా ఉన్న స్టీల్ను కత్తిరించి లోకో ట్రైన్ ద్వారా బయటికి తరలిస్తున్నట్లు వివరించారు. సొరంగంలోని ఊట నీటిని ప్రతిరోజు అత్యధిక సామర్థం గల పంపుల ద్వారా బయటికి పంపించేస్తున్నట్లు తెలిపారు. సహాయక బృందాలు ప్రతినిత్యం తమకు కేటాయించిన పనిని దిగ్విజయంగా పూర్తి చేస్తూ సహాయక పనులను వేగవంతం చేస్తున్నారని కొనియాడారు. సహాయక సిబ్బంది పండుగలను సైతం లెక్కచేయకుండా సహాయక చర్యల్లో పాల్గొనడం అభినందనీయమని, వారి యొక్క స్ఫూర్తిని ప్రశంసించారు. మట్టి తవ్వకాలు కనుగుణంగా వెంటిలేషన్ పునరుద్ధరణ జరుగుతుందని, సహాయక సిబ్బందికి ఎటువంటి సమస్యలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామని ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి, వివరించారు. ఈ సమీక్ష సమావేశంలో నాగర్ కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ దేవ సహాయం, ఆర్మీ అధికారులు వికాస్ సింగ్, విజయ్ కుమార్, ఎస్డి ఆర్ ఎఫ్ అధికారి గిరిధర్ రెడ్డి, హైడ్రా అధికారి సుదర్శన్ రెడ్డి, దక్షిణ మధ్య రైల్వే అధికారి నేతి చంద్ర, సింగరేణి మైన్స్ రెస్క్యూ అధికారి, జె పి కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



సమీక్షలో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి శివశంకర్

## రాజీవ్ యువ వికాస పథకానికి ఎక్కువమంది దరఖాస్తులు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలి

- వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 31 ప్రభాతవార్త:** రాజీవ్ యువ వికాసం పథకంపై సోమవారం సాయంత్రం హైదరాబాదు నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. నాగర్‌కర్నూల్ జిల్లా వీడియో కాన్ఫరెన్స్ మందిరంలో సంబంధిత జిల్లా అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని దాదాపు 5 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఇతర వెనకబడిన తరగతుల నిరుద్యోగ యువత ఆర్థికంగా ఎదిగేందుకే ఈ పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం అమలు ద్వారా రాష్ట్రంలో నిరుద్యోగం తగుతుందన్నారు. అర్హులైన వారు ఏప్రిల్ 5, 2025లోపు దరఖాస్తు చేసుకునే విధంగా అధికారులు నిరుద్యోగ యువతకు అవగాహన కల్పించాలన్నారు. 50 వేల రూపాయల లోపు రుణానికి వంద శాతం మాఫీ, లక్ష రూపాయల లోపు రుణానికి 90 శాతం మాఫీ, లక్ష నుంచి రూ.2 లక్షల వరకు 80 శాతం రాయితీ. 2లక్షల రూపాయల నుంచి రూ.4 లక్షల వరకు 70 శాతం రాయితీ లభిస్తుందని రాయితీ పోను మిగిలిన మొత్తాన్ని బ్యాంకు లోన్ల ద్వారా అందిస్తారనీ, ఈ పథకం - మిగతా4లో..



వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

## ప్రవక్త చూపిన మార్గమే దైవ మార్గం...



రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక నమాజ్ చేస్తున్న ముస్లిం సోదరులు

- రంజాన్ మాసంలో ఉన్న నిష్ట యేడాది పాటు కొనసాగించాలి
- జామియా నిజామీయా ఆలిమ్ హాఫీజ్ షాకీర్ సిద్దిఖీ

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 31 ప్రభాతవార్త:** రంజాన్ మాసంలో ముస్లింలు నిష్టతో రోజా ఉండటమే కాకుండా తమ ఆస్తిలో ఉన్న దాని విలువ ఆధారంగా జకాత్ ద్వారా పేదలకు దానం చేయడం వంటి పనులను నిష్టతో చేస్తారని, అదే విధంగా మిగతా 11 మాసాలు కూడా అంతే నిష్టగా మెలగాలని జామియా నిజామీయా ఆలిమ్ హాఫీజ్ షాకీర్ సిద్దిఖీ అన్నారు. ఇస్లాం మతం ఎంతో పవిత్రమైనదని సమాజం ఇస్లాం మతాన్ని ఆదరిస్తుందన్నారు. ఇస్లాం మతం పవిత్రతను కాపాడుతూ మన వ్యవహారం ఉండాలని సూచించారు. ఈద్-ఉల్-ఫితర్ సందర్భంగా సోమవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని శ్రీపురం రోడ్డులో గల ఈద్గా వద్ద ఆయన ఆధ్యాత్మిక ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా షాకీర్ సిద్దిఖీ మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త ఆధారంగా దేవుడు ముస్లింలకు పవిత్ర రంజాన్ మాసాన్ని అందించారన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ వడ్డీ వ్యాపారాలు, మద్యం వ్యాపారాలు వంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. మహమ్మద్ ప్రవక్త దేవుడి ద్వారా మనకు అందించిన నమాజ్, రోజా, జకాత్,హజ్ వాటిని నిష్టగా అమలు చేస్తూ దైవ ప్రాప్తి పొందాలని సూచించారు. అనంతరం హాఫీజ్ మహబూబ్ అలీ మాట్లాడుతూ ముస్లింలు నిష్టగా ఉంటూ ఇస్లాం ధర్మాన్ని ముందుకు తీసుకెళ్లాలన్నారు. ఇస్లాం మతం ఎంతో పవిత్రమైన దని దేవుడు మనిషిని భూమి పైకి పంపడం ద్వారా ఆయన చూపిన మార్గాలను దైవాంశ సంభూతుడైన మహమ్మద్ ప్రవక్త చూపిన మార్గంలో నడవాలని పిలుపు నిచ్చారు. దీంతో పాటు రంజాన్ మాసం ప్రాముఖ్యత మానవ జన్మ యొక్క విలువలు అనే అంశాన్ని వివరించారు. భక్తితో ఈద్-ఉల్-ఫితర్ నమాజును జామా మస్జీద్ షాహి ఇమామ్ అబ్దుల్ హక్ తనయుడు హాఫీస్ మొహమ్మద్ అన్వారుల్ హక్ చదివించారు. ఈద్-ఉల్-ఫితర్ కుద్బాను ఇమామ్ అబ్దుల్ హక్ చదివించి ప్రత్యేక దువాను గావించారు. వక్ఫ్ కాంప్లెక్స్ కమిటీ కార్యదర్శి అబ్దుల్లాఖాన్ ఈద్గా వద్ద ఏర్పాట్లు చేసిన మునిసిపాలిటీ అధికారులకు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా ముస్లింలకు శుభాకాంక్షలు తెలపడానికి వచ్చిన ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు శశిధర్ రెడ్డి, బీఎస్పీ నాయకులు కొత్తపల్లి కుమార్ లకు కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ కూచకుల దామోదర్ రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ నాగం జనార్దన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే - మిగతా4లో..



ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి

## ఈద్గా సందర్శన

- మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ డి. జానకి
- బందోబస్తు ఏర్పాట్లపై సమీక్ష

**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 31 ప్రభాతవార్త:** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని మహబూబ్‌నగర్‌లోని ఈద్గాను జిల్లా ఎస్పీ డి.జానకి సందర్శించారు. ఈసందర్భంగా ఈద్గా వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాట్లను స్వయంగా పరిశీలించి, అక్కడ విధుల్లో ఉన్న పోలీస్ సిబ్బందితో మాట్లాడారు. శాంతి భద్రతలు, ప్రజల సౌకర్యం, ట్రాఫిక్ నిర్వహణ వంటి అంశాలపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎస్పీ మాట్లాడుతూ, రంజాన్ పండుగను జిల్లాలో శాంతియుతంగా, హర్షోల్లాసంగా నిర్వహించేందుకు పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ప్రజల రద్దీని దృష్టిలో ఉంచుకుని సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ, ట్రాఫిక్ నియంత్రణ, అత్యవసర సేవల ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పండుగ సందర్భంగా ఈద్గా, మసీదులు, ప్రధాన కూడళ్ల వద్ద అదనపు బందోబస్తును ఏర్పాటు చేసి, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీస్ విభాగం అప్రమత్తంగా పని చేయాలి అని సూచించారు. ప్రజలెవరైనా అనుమానాస్పద వ్యక్తులు, సంఘటనలు గమనించినా పోలీసులకు వెంటనే సమాచారం అందించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ - మిగతా4లో..

## జ్ఞాన సమాజ నిర్మాణమే స్వేరోస్ లక్ష్యం

**ఏప్రిల్ 13న తలకొండపల్లిలో భయ దహన కార్యక్రమం...**

**సీనియర్స్ స్వేరో దుబ్బ నాగేష్**



గోడ పత్రికను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**వెల్దండ, మార్చి 31 ప్రభాతవార్త:** జ్ఞాన సమాజ నిర్మాణమే లక్ష్యంగా స్వేరో ఫౌండర్ చైర్మన్ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ముందుకు సాగుతున్నారని జంగిలి నిరంజన్, సీనియర్స్ దుబ్బ నాగేష్ పేర్కొన్నారు. సోమవారం వెల్దండ మండల కేంద్రంలోని అంబేద్కర్ భవన్లో భీమ్ దీక్ష ముగింపు సభ గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అణగారిన వర్గాలకు అక్షరంపైన, ఆర్థికం పైన పెత్తనం, జాతులకు భయనిర్మూలన జరిగితేనే ఆత్మగౌరవం లభిస్తుందని వారు పేర్కొన్నారు. మార్చ్ 15న నెలకొండపల్లిలో ప్రారంభమైన భీమ్ దీక్ష ఏప్రిల్ 13న తలకొండపల్లిలో ముగుస్తుందని వారు పేర్కొన్నారు. భీమ్ దీక్ష ముగింపు సభకు మండలంలోని ప్రతి గ్రామం నుంచి భారీ ఎత్తున తరలి రావాలని, మహనీయుల కలలు కన్న ఆశయాలను సాధించుకునేందుకు సమాయత్తం కావాలని వారు పిలుపునిచ్చారు. అక్షరం ఆర్థికంఆరోగ్యం లక్ష్యంగా స్వేరో నెట్వర్క్ ముందుకు సాగుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో సేవ నాయకులు రామస్వామి, రాజు, వెంకటయ్య, ప్రభాకర్, నాగయ్య, శీను, భాస్కర్, కిరణ్, పలు గ్రామాలకు చెందిన నాయకులు తదితరులు ఉన్నారు.

## శివకుమార్‌ను అభినంధించిన మాజీ రాష్ట్రపతి శ్రీ రాంనాథ్ కోవింద్

**కల్వకుర్తి, మార్చి 31 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణానికి చెందిన స్వామివివేకానంద సేవా బృందం అధ్యక్షుడు శివకుమార్ చేపడుతున్న అనేక రకాల సేవా కార్యక్రమలకు భారత ప్రభుత్వం ప్రకటించిన నేషనల్ యూత్ అవార్డును అభినందిస్తూ, సోమవారం న్యూఢిల్లీలోని రాష్ట్రపతి అధికార గృహంలో మాజీ భారత దేశ రాష్ట్రపతి శ్రీ రాంనాథ్ కోవింద్ శివకుమార్‌ను అభినందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్ పుష్పగుచ్చం, తిరుమల తిరుపతి స్వామి వారి విగ్రహం, ప్రసాదాలు అందించినట్లు తెలిపారు. అనంతరం మాజీ రాష్ట్రపతి శివ కుమార్ చేస్తున్న కార్యక్ర మాల గురించి 30 నిమిషాలకు పైగా చర్చించారు. రైతుల కోసం శివ అగ్రీ క్లినిక్ ద్వారా చేస్తున్న వీడియోస్, నిరుపేదలకు చేసిన మిగులు ఆహార పంపిణీ, అవయవధానం వంటి విషయాలు అనంతరం దేశంలో ఒకటే దేశం, ఒకటే ఎన్నికలుపై చర్చించడం జరిగింది, రానున్న రోజుల్లో రాజకీయాల్లో, దేశ సేవలో యువత పాత్ర ఎలా ఉండాలని మాట్లాడారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ నేషనల్ యూత్ అవార్డు గ్రహిత బిసతి భరత్, విశాలాక్షి ఫౌండేషన్ నీలయ్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.



శివకుమార్‌ను అభినందిస్తున్న మాజీ రాష్ట్రపతి

## నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ

**వనపర్తి క్రైమ్, మార్చి 31 ప్రభాతవార్త :** పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డిసిపిపి మధుకర్ స్వామి సారధ్యంలో పరమస్తు క్రియేటివ్ ఫౌండేషన్, రాంకీ ఫౌండేషన్, లైన్స్ క్లబ్ ఆఫ్ గ్రీన్ ల్యాండ్స్ సంయుక్త ఆధ్వర్యంలో రైల్వే రిక్రూట్మెంట్ బోర్డ్ ఆర్ఆర్‌బి గ్రూప్ డి పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు ఉచితంగా 34 నెలల పాటు ఉచిత భోజన వసతితో కూడిన నాణ్యమైన శిక్షణను హైదరాబాద్ లోని శ్రీధర్ సిసిఈ ఇనిస్ట్యూట్ సహకారంతో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్ రాష్ట్ర కోఆర్డినేటర్ గద్దె భాస్కర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉచిత శిక్షణ పొందడానికి ఏప్రిల్ 5వ తేదీన రెండు ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో వివిధ సెంటర్లలో అర్హత పరీక్ష నిర్వహిస్తారనీ. ఇందులో భాగంగా తెలంగాణలోని వనపర్తి, హైదరాబాద్, అమీర్ పేట్ దిల్ సుక్ నగర్ పరీక్ష కేంద్రాలలో అర్హత పరీక్ష 100మార్కులు గాను 90 నిమిషాల సమయం కేటాయించబడిందనీ తెలిపారు. అర్హత ఆసక్తి గల అభ్యర్థులు ఏప్రిల్ 3 తేదీలోపు తమ పేర్లు నమోదు చేసుకోవాలని మరిన్ని వివరాలకు పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్ టెలిగ్రామ్ గ్రూప్ ఫాలో కావాలని సూచించారు. సందేహాలకు సెల్ నెంబర్ 9542433427 సంప్రదించాలని కోరారు.

## గద్వాల ఈద్గా వద్ద ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు

**తెలిపిన మాజీ జడ్పి చైర్మన్ సరిత తిరుపతయ్య**



గద్వాల ఈద్గా వద్ద ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న జడ్పి మాజీ చైర్మన్ సరిత తిరుపతయ్య

**గద్వాల, మార్చి 31 ప్రభాతవార్త :** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ధరూర్ మెట్టు ఈద్గా వద్ద రంజాన్ పర్వదినం సందర్భంగా ఏర్పాటుచేసిన ప్రత్యేక ప్రార్థన కార్యక్రమంలో జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య, మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్ లు కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సరిత తిరుపతయ్య మాట్లాడుతూ భక్తి శ్రద్ధలతో కఠినమైన ఉపవాస దీక్షలు ముగించుకుని ప్రేమ, శాంతి, సౌభ్రాతృత్వానికి ప్రతీక అయిన రంజాన్ పండుగను జరుపుకుంటున్న ముస్లిం సోదర సోదరీమణులందరికీ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం సిఎం రేవంత్ రెడ్డి తరపు న శుభాకాంక్షలు తెలిపారు. అల్లా చూపిన మార్గంలో నడవాలని, అల్లా చల్లని దీవెనలు అందరిపై ఉండాలని సరిత తిరుపతయ్య ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న మాజీ ఎంపీటీసీ ఇంద్రకంటి వెంకటేష్

**వీపనగండ్ల, మార్చి 31 ప్రభాతవార్త :** మండలంలోని సంగినేనిపల్లి గ్రామంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ ఆ గ్రామ మాజీ ఎంపీటీసీ ఇంద్రకంటి వెంకటేష్, కాంగ్రెస్ నాయకులు చిన్నారెడ్డి మాజీ సర్పంచ్ పందెం విజయ భాస్కర్ రెడ్డి సోమవారం పంపిణీ చేశారు. ఆ గ్రామానికి చెందిన దేశముని సత్యనారాయణ కు 35.500 రూపాయలు, ఉడుత బాలమ్మ 19 వేల రూపాయలు చెక్కులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అనారోగ్య పరిస్థితులు ఇబ్బందుల కారణంగా ఉండేటటువంటి వారికి కొంత తోడుగా ఈ రిలీఫ్ ఫండ్ అందజేయడం జరుగుతుందని వారు ఈ సందర్భంగా తెలిపారు. అంతేగాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అనేకమంది పేదవారికి అనా రోగ్యం పాలై ఇబ్బందులకు గురవుతున్న వారికి ఈ సీఎం రిలీఫ్ ఫండ్ అందజేయడం జరుగుతుందని వారు ఈసందర్భంగా తెలిపారు. వారికి ఇది ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీఉపసర్పంచ్ రామచంద్రయ్యగౌడ్, మీసాల మోహన్ , తెలుగు రాముడు, రామన్ గౌడ, మీసాలకురుమయ్య, జంగంశ్రీను, గోవులనాగరాజు, వెంకట్‌స్వామిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నివాస గృహాల్లోకి నాగుపాము

**పట్టుకుని దూరంగా వదిలేసిన కావలి రామకృష్ణ**

**రాజాపూర్ మార్చి 31 ప్రభాతవార్త :** రాజాపూర్ మండల కేంద్రంలోని ఎస్సీ వాడలో గల మాజీ ఎంపీపీ అన్మగల్ల నరసింహులు ఇంటి సమీపంలో శుక్రవారం ఓ నాగు పాము నివాస గృహంలోకి చొరబడడంతో స్థానికులు సామాజికవేత్త రాజాపూర్ మండల కేంద్రానికి చెందిన కావలి రామకృష్ణకు సమాచారం ఇవ్వడంతో తాను నాగు పామును పట్టుకుని దూరంగా వదిలేశారు. దీంతో ఆ కాలనీవాసులు ఊపిరి పీల్చుకున్నారు. పామును చాకచక్యంగా పట్టుకుని దూరంగా వదిలేయడంతో కాలనీవాసులు కావాలి రామకృష్ణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



నాగుపామును పట్టుకుని దూరంగా వదిలేస్తున్న కావలి రామకృష్ణ

# ఘనంగా ఈద్-ఉల్-ఫితర్(రంజాన్) వేడుకలు



రంజాన్ వేడుకలకు హాజరైన మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు బస్వరాజ్‌గౌడ్ ఇతర నాయకులు



ఇఫ్తార్‌లో పాల్గొన్న పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్ ఇతర నాయకులు



ఈద్గా వద్ద రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

**భూత్పూర్, మార్చి 31, ప్రభాతవార్త :** ముస్లింలు ఎంతో పవిత్రంగా జరిపే ఈద్-ఉల్-ఫితర్(రంజాన్)వేడుకల్ని సోమవారం భూత్పూర్ పట్టణ, రూరల్ ప్రాంతాల్లో ముస్లింలు ఎంతో ఘనంగా నిర్వహించారు. నెలరోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలు చేసి రోజుకు ఐదు సార్లు నమోజులతో పవిత్ర శుద్ధిబుద్ధితో రంజాన్ ఉపవాస మాసాన్ని ముగించుకుని ఆదివారం నెలవంక దర్శనంతో ఉపవాస దీక్షలు విరమించి సోమవారం రంజాన్ వేడుకలు నిర్వహించారు. ముస్లింలంతా ఈద్గా వద్దకు చేరి రంజాన్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. చిన్నా పెద్దా అనే వయోభేదం లేకుండా కొత్త దుస్తులు ధరించి సాంప్రదాయబద్దంగా నెత్తిన టోపి ధరించి, శర్వానీలతో ముస్తాబై ఈద్గాల వద్ద ప్రత్యేకప్రార్థనలు నిర్వహించారు. భూత్పూర్ పట్టణ కేంద్రంలో నిర్వహించిన రంజాన్ వేడుకల్లో భాగంగా ముస్లింలు ప్రార్థనలు జరిపే ఈద్గా వద్దకు వివిధ పార్టీల నాయకులు చేరుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈద్గా వద్దకు చేరుకున్నవారిలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు, మాజీ మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్‌తో పాటు నాయకులు సత్తూర్ నారాయణగౌడ్, టి మురళిధర్‌గౌడ్, తూము శ్రీనివాస్‌రెడ్డి, సత్తూర్ అశోక్‌గౌడ్, సత్తూర్ సురేష్‌గౌడ్, పులగుర్ల మల్లేష్, గడ్డం రాములు, గడ్డం యాదయ్య, గడ్డం ప్రేమ్‌కుమార్, సత్తూర్ తిరుపతయ్యగౌడ్, సత్తూర్ కృష్ణయ్యగౌడ్ తదితరులు బీఆర్ఎస్ రాష్ట్ర మైనార్టీ నాయకులు మొహ్మద్ సాధిక్‌తో పాటు పార్టీ ఇతర మైనార్టీ నాయకులు మొహ్మద్ ఆహ్మద్, ఎండి యాసిన్, ఎండి ఖదీర్, ఎండి జహంగీర్, ఎండి ఇబ్రహీం, ఎండి నయీంలతో పాటు కాంగ్రెస్ సేవాదల్ రాష్ట్ర కార్యదర్శి అబబాకర్ సిద్ధిఖీ ఇతర ముస్లిం మతపెద్దలు, ముస్లిం నాయకులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

**అమిస్తాపూర్‌లో..** రంజాన్ పండుగ సందర్భంగా భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని అమిస్తాపూర్‌లో ముస్లింలు ముందస్తుగా నిర్వహించిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నుంచి పట్టణ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్, పార్టీ ప్రధాన కార్యదర్శి లిక్కి విజయ్ కుమార్‌గౌడ్‌లతో పాటు నాయకులు లిక్కి రాజేశ్‌గౌడ్, బోరింగ్ నర్సింహులు, గడ్డం ఎల్లప్ప, మునిస్వామిలు హాజరై ఈద్గా వద్దకు చేరుకుని ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

**ముస్లిం సోదరులకు పవిత్ర రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన పచ్చర్ల శ్రీధర్ గౌడ్**

**మల్దకల్, మార్చి31 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఈద్గా దగ్గర ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన జోగులాంబ గద్వాల జిల్లా గౌడ్ సంఘం అధ్యక్షుడు పచ్చర్ల శ్రీధర్ గౌడ్. ముస్లిం సోదరులు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలో పచ్చర్ల శ్రీధర్ గౌడ్ పాల్గొన్నారు. అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకుంటూ, ఈద్ ముబారక్ అంటూ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం సోదర సోదరీమణులంతా పండగ పర్వదిన వేడుకలను సంతోషంగా జరుపుకోవాలని, పవిత్ర రంజాన్ రోజు ప్రార్థనలతో అల్లా దీవెనలు మన అందరిపై ఉండాలని అన్నారు. అల్లా ఆశీస్సులతో జోగులాంబ గద్వాల జిల్లా ప్రజలంతా పాడిపంటలు, సుఖ సంతోషాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొంకల సుదర్శన్ గౌడ్, గౌడ సంఘం నాయకులు, ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**అమరచింతలో ఘనంగా రంజాన్ వేడుకలు**

**అమరచింత, మార్చి 31 ప్రభాతవార్త :** పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులు గత నెల రోజులుగా ఉపవాస దీక్ష నిర్వహించారు. సోమవారం రంజాన్ పండుగ సందర్భంగా నుండి ముస్లిం సోదరులు ఈద్గా వరకు ర్యాలీగా వెళ్లి ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. రంజాన్ విశిష్టత ను మత గురువు వివరించారు. అలాగే రంజాన్ పండుగ సందర్భంగా మఖ్తల్ ఎమ్మెల్యే, డాక్టర్ వాకిటి శ్రీహరి, పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి, కేశం నాగరాజుగౌడ్, మాజీ జెడ్పిటిసి, హెచ్ బి రాజేందర్ సింగ్, టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు, అక్కల నరసింహులు గౌడ్, టిఆర్ఎస్ పార్టీ పట్టణ కార్యదర్శి, చిన్న బాలరాజు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు, అరుణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, కేజీ మహేందర్ రెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి, జిఎస్ గోపి, మాజీ ఎంపీటీసీలు, మహంకాళి విష్ణు, తిరుమలేష్ ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.

**ఈద్గా దగ్గర ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన బాసు హనుమంతు నాయుడు**

**గద్వాల, మార్చి 31 ప్రభాతవార్త :** గద్వాల నియోజకవర్గం గద్వాల పట్టణంలోని ఈద్గా దగ్గర రంజాన్ పర్వదినం పురస్కరించుకొని ముస్లిం సోదరులు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలో బాసు హనుమంతు నాయుడు పాల్గొన్నారు. అనంతరం, ఒకరికొకరు ఆలింగనం చేసుకుంటూ, ఈద్ ముబారక్ అంటూ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ముస్లిం సోదర సోదరీమణులకు ఈద్ ఉల్ పితర్ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం సోదర సోదరీ మణులంతా పండగ పర్వదిన వేడుకలను సంతోషంగా జరుపుకోవాలని, పవిత్ర ప్రార్థనలతో అల్లా దీవెనలు పొందాలని అన్నారు. అల్లా ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలంతా పాడిపంటలు, సుఖ సంతోషాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. గత కెసిఆర్ ప్రభుత్వంలోని ముస్లిం సోదరులకు ప్రతి గ్రామంలో షాది ఖాన, దర్గాలకు ఈద్గా నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మోనేష్, మల్దకల్ మండలం బిఆర్ఎస్ పార్టీ నాయకులు డి.శేఖర్ నాయుడు, శ్రీరాములు, గంజిపేట రాజు, బీచుపల్లి, కురువ పల్లయ్య, ఎండి.మాజ్, ఆటో ముక్బాల్, మునిమోర్య, నరసింహులు, గంగాధర్, తిమ్మప్ప, ప్రవీణ్, చిన్న, మైబు, వెంకటేష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు, ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**ఘనంగా రంజాన్ వేడుకలు**

**ఆత్మకూరు, మార్చి 31 ప్రభాతవార్త :** గత నెల రోజులుగా పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఉపవాస దీక్ష నిర్వహించిన ముస్లిం సోదరులు సోమవారం మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంతో పాటుగా మండలంలోని గ్రామాలలో రంజాన్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ప్రధానంగా ఆత్మకూరు పట్టణంలోని ఈద్గా వద్దకు ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం నిర్వహించుకుంటున్న రంజాన్ పండుగ సమైక్యస్ఫూర్తికి నిదర్శనంగా నిలుస్తుందని పలువురు కొనియాడారు. పట్టణంలోని ఈద్గా వద్ద ప్రార్థనలు పూర్తయిన అనంతరం అక్కడికి చేరుకున్న వివిధ పార్టీల నాయకులు ముస్లిం సోదరులను అలింగనం చేసుకుంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మొగిలి గంగాధర్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ గాయత్రీ రవికుమార్ యాదవ్, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రవికుమార్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాసులు, తులసిరాజు యాదవ్, రహమతుల్లా ,పరమేష్ తదితరులతో పాటుగా పలు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

**భక్తి శ్రద్ధలతో రంజాన్ పండుగ వేడుకలు**

**వెల్దండ, మార్చి 31, ప్రభాతవార్త:** ముస్లింలకు అతి పవిత్రమైన మాసం రంజాన్. ఆదివారం సాయంత్రం ఆకాశంలో నెలవంక కనిపించడంతో సోమవారం రంజాన్ పండుగను నిర్వహించుకోవాలని మత గురువులు ప్రకటించడంతో ముస్లిం సోదరులు వెల్దండ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో రంజాన్ పర్వదిన వేడుకలను నిర్వహించుకున్నారు. ముస్లిం సోదరులు వేకువజామునే లేచి కొత్త దుస్తులు ధరించి ఈద్గాల వద్దకు కుటుంబ సభ్యులతో కలిసి ఈద్ ఉల్ ఫితర్ ప్రత్యేక నమాజ్ చేయడంతో రంజాన్ మాసం పూర్తైనట్లు మత గురువులు పేర్కొన్నారు. ఈద్గాల వద్దకు వెల్దండ గ్రామ మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోతిలాల్‌నాయక్, తాలూకా కిసాన్ సెల్ అధ్యక్షులు పర్వత్‌రెడ్డి, కాంగ్రెస్‌పార్టీ నాయకులు సంజీవ్‌కుమార్ యాదవ్, మట్ట వెంకటయ్యగౌడ్‌లు చేరుకొని ముస్లిం సోదరులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. మాజీ కోఆప్షన్‌హమీద్ నివాసంలో ఏఐసీసీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి, వెల్దండ మండల కేంద్రంలో రషీద్ నివాసంలో రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన తేనేటి విందు కార్యక్రమంలో ఎమ్మెల్యే కసిరెడ్డినారాయణరెడ్డి, జెడ్పీ వైస్‌చైర్మన్ ఠాకూర్‌బాలాజీసింగ్, వెల్దండ గ్రామ మాజీ సర్పంచ్ యెన్నం భూ పతిరెడ్డిలు హాజరయ్యారు. తేనేటి విందు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యేతో పాటు పలువురు ప్రముఖులను శాలువాలతో సన్మానిం చారు. కార్యక్రమంలో నాయకులు రహిమాన్, యాకుబ్, సాధిక్, అలీమ్, హమీద్, వలియోద్దీన్, ఇమ్రాన్, అంజాద్, కలీమ్, ఫరీద్, సమ్మద్, సాజిద్, వాజిద్, బడే సాబ్, జహంగీర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

**ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన మండల కాంగ్రెస్ నాయకులు**

**పెబ్బేరు, మార్చి 31 ప్రబాతవార్త :** పెబ్బేరు పట్టణంలో జామా మసీదులో సోమవారం ఘనంగా రంజాన్ పండుగ సందర్భంగా మైనార్టీ సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముస్లిమల పవిత్ర రంజాన్ నెల రోజులుగా ఉపవాసాలు ఉండి పండుగగా జరుపుకుంటున్న రంజాన్ ముస్లిం సోదరులకు మండల కాంగ్రెస్ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. ముస్లింల పవిత్ర రంజాన్ పండగ సందర్భంగా పెబ్బేరు మున్సిపాలిటీ ప్రక్కన గల ఈద్గ (తాతయ్య దర్గా) దగ్గర ప్రార్ధన నిర్వహించిన అనంతరం, వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఆయురారోగ్యాలతో పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా తమ కుటుంబాలు అన్ని విధాలుగా బాగుండాలని ఆశభావం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో మర్కట్ యార్డ్ వైస్ చైర్మన్ ఎద్దుల విజయ వర్ధన్ రెడ్డి, జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు వెంకట్ రాములు యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటే సాగర్, రంజిత్ కుమార్, రాములు యాదవ్, వినయ్, జగదీశ్వర్ రెడ్డి, రంగం నరసింహ, ఆశన్న, సునీల్ కుమార్, నరేందర్ ,శివ సాయి, అంజి , డైరెక్టర్ రాములు, రణధీర్ రెడ్డి ,మోతి రాములు తదితరులు పాల్గొన్నారు.

**ఘనంగా రంజాన్ వేడుకలు..**

**మక్తల్, మార్చి 31 ప్రభాతవార్త:** రంజాన్ పర్వదిన వేడుకలను సోమవారం మక్తల్ నియోజకవర్గంలో ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మక్తల్ పట్టణంలోని ఈద్గా వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే డా. వాకిటి శ్రీహరి, బికేఆర్ ఫౌండేషన్ చైర్మన్ బాలకృష్ణ రెడ్డి, మాజీ జడ్పిటిసి జి. లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీపీ గడ్డంపల్లి హనుమంతులతో కలిసి ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకుని పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పీ. నరసింహ గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని కర్ని, చిట్యాల, రుద్ర సముద్రం, జక్లేర్, గుడిగండ్ల, మంతన్ గోడ్ తదితర గ్రామాల్లో రంజాన్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

**ఘనంగా రంజాన్ వేడుకలు**

**ఉప్పునుంతల, మార్చి 31 ప్రభాతవార్త :** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం మండలంలో ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో రంజాన్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఆయా గ్రామాలలో ప్రత్యేకంగా అలంకరించిన ఈద్గాల వద్ద ప్రార్థనలు చేశారు. గత నెల రోజుల నుంచి రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని దీక్షలు నిర్వహించారు. దీక్ష ముగింపు రోజు నెలవంక కనిపించడంతో ముస్లిం సోదరులు రంజాన్ పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. ముస్లిం సోదరులు చప్పులతో గ్రామ శివారులో ఉన్న ఈద్గాల వదకు వెళ్లి ప్రార్థన చేశారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు, ఈద్ ముబారక్ తెలిపారు. తదుపరి ఇంటికి చేరుకొని షీర్ కుర్మా పాయసాన్ని బంధుమిత్రులతో కలిసి ఆరగించారు. పవిత్రమైన రంజాన్ మాసం విజయవంతంగా ముగిసిపోవడంతో ముస్లిం సోదరులు భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. మండల కేంద్రమైన ఉప్పునుంతలలో మజీద్ కమిటీ అధ్యక్షులు గఫార్ ఆధ్వర్యంలో ర్యాలీతో మర్రి పల్లి మార్గంలో ఉన్న ఈద్గా వరకు వెళ్లి ప్రార్థన చేశారు. తదుపరి ఒకరినొకరు ఆలింగనం చేసుకుని అభినందనలు తెలుపుతున్నారు. ముస్లిం సోదరులకు మండలంలోని కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులు ముస్లిం సోదరులకు అభినందనలు తెలిపారు. గ్రామాలలో ఈద్గాలో వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్సై వెంకట్ రెడ్డి, ఎంఎస్ ఐ బ్రహ్మయ్య ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ అధ్యక్షులు ఎంఎ గఫార్ , మన్సూర్ ఖాన్, బషీర్, అబ్బు బాకర్, సయ్యద్ ఉస్మాన్, మహమ్మద్ బురాన్, జహంగీర్, చాంద్ పాషా, ముస్తఫా, నజీర్ పాషా, జహంగీర్ , జిలాని, ఇస్మాయిల్ ,హబీబ్, సైదులు, రజాక్, మజీద్, రంజాన్, సమీర్, జహీర్, కాశీం, జహంగీర్‌లు పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని పెనిమెళ్ళ, లక్ష్మాపూర్, వెల్టూర్, మర్రిపల్లి, సదగోడు తదితర గ్రామాల్లో ముస్లిం సోదరులు ఈద్గాలో వద్ద ప్రార్థనలు చేశారు.




ఆత్మకూరులో..



ఉప్పునుంతలలో మర్రిపల్లి మార్గంలో



జామ మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న మైనార్టీ సోదరులు



ముస్లిం సోదరులతో ఎమ్మెల్యే..



ముస్లిం సోదరులకు పండగ శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

**ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మాజీ జడ్పీటీసీ రాజేంద్ర ప్రసాద్ యాదవ్**

**శ్రీ రంగాపురం, మార్చి 31 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని ఈద్గా వద్ద రంజాన్ పర్వదినం సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థన కార్యక్రమంలో రాజేంద్ర ప్రసాద్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రాజేంద్ర ప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ భక్తి శ్రద్ధలతో కఠినమైన ఉపవాస దీక్షలు ముగించుకుని ప్రేమ, శాంతి, సౌభ్రాతృత్వానికి ప్రతీక అయిన రంజాన్ పండుగను జరుపుకుంటున్న ముస్లిం సోదర సోదరీమణులందరికీ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం సిఎం రేవంత్ రెడ్డి తరపున శుభాకాంక్షలు తెలిపారు. అల్లా చూపిన మార్గంలో నడవాలని, అల్లా చల్లని దీవెనలు అందరికీ ఉండాలని రాజేంద్ర ప్రసాద్ యాదవ్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో వారితో పాటు శ్రీ రంగాపురం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు యం.గంగాధర్ యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బహుజన రమేష్, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రామరాజు, నాయకులు కార్యకర్తలు, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

**ఘనంగా రంజాన్ పర్వదిన వేడుకలు**

**కోయిల్ కొండ, మార్చి 31 ప్రభాతవార్త :** కోయిలకొండ మండలంలో సోమవారం పవిత్ర రంజాన్ పర్వదిన వేడుకలను ముస్లిం సోదరులంతా ఘనంగా జరుపుకున్నారు. నెలరోజుల పాటు ఉపవాస దీక్షలు చేపట్టి రంజాన్ పర్వదినంతో ముగించారు. మండల కేంద్రమైన కోయిలకొండలో ముస్లిం సోదరులంతా ఊరేగింపుగా బయలుదేరి ఈద్గా దగ్గరకు చేరుకొని అల్లాను స్మరిస్తూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. గ్రామస్తులు గ్రామ మాజీ సర్పంచ్ బి. కృష్ణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జి. రవీందర్ ముదిరాజ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాదగారి విద్యాసాగర్ గౌడ్, నాయకులు పిట్ల శేఖర్ ముదిరాజ్, వేముల జగన్ గౌడ్, ఎం. రామస్వామి, వేముల విక్రం తేజ్ గౌడ్, జి.మనోజ్ కుమార్, బండి నాగరాజు తదితరులు ఈద్గా దగ్గరకు వెళ్లి ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ ఒకరినొకరు ఆప్యాయతతో ఆలింగనం చేసుకున్నారు. కార్యక్రమంలో ముస్లిం పెద్దలు షమీం, సిరాజుద్దీన్, ఖాన్, గులాం దస్తగిరి, గౌస్, హాజల్లి చావుస్, ఖాజా నవాజ్, అబ్దుల్ జహీద్, మహబూబ్ ఖాన్, తదితర ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.





అమరచింతలో ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలుపుతున్న వివిధ రాజకీయ పార్టీల నాయకులు



శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు హన్మంత్ నాయుడు

## మతసామరస్యానికి ప్రతీక పండుగలు

రంజాన్ వేడుకల్లో మాజీ మంత్రి సీ లక్ష్మారెడ్డి

**జడ్చర్ల, మార్చి 31, ప్రభాతవార్త:** జడ్చర్ల పట్టణంలో బీఆర్ఎస్ నేత ఇర్ఫాన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి డా. సి. లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. గంగా జమున తెహజీబ్‌కు తెలంగాణ నిలయంగా ఉందన్నారు. సోదరభావంతో హిందూ, ముస్లిం లు ఒకరి పండగలను మరొకరు గౌరవిస్తున్నారని తెలిపారు. అభివృద్ధిలో సామాజిక భద్రత కీలకంగా ఉంటుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో మైనార్టీల అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేపట్టామని గుర్తుచేశారు. కార్యక్రమంలో జిల్లాపరిషత్ మాజీ వైస్‌చైర్మన్ కొడుగల్‌యాదయ్య, డీసీఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్‌రెడ్డి, మునిసిపల్ చైర్‌పర్సన్ కోనేటి పుష్పలత. సర్పంచుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రణీల్ చందర్, కౌన్సిలర్ శశికాంత్, నాయకులు పాలాది రామ్మోహన్, పటోళ్ల నాగిరెడ్డి, డానిష్, ఇమ్ము, కరాటే శ్రీను, శంకర్‌నాయక్, బీకేఆర్ , సందీప్ పాల్గొన్నారు.


రంజాన్ వేడుకల్లో మాజీ మంత్రి లక్ష్మారెడ్డి, నాయకులు

## జామియా మసీదులో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం అభినందనీయం : ఎమ్మెల్యే

**అమరచింత, మార్చి 31 ప్రభాతవార్త :** పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా జామియా మసీదులో ముస్లిం సోదరులు ఐక్యమత్యంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని మక్తల్ ఎమ్మెల్యే, డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు. సోమవారం అమరచింత మండల కేంద్రంలోని జామీయ మసీదులో మసీదు కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 8 సీసీ కెమెరాలు పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి, కేశం నాగరాజు గౌడ్‌తో కలిసి సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కుల మతాలకతీతంగా ప్రతి దేవాలయంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల నేరాలు అరికట్టడం తోడ్పడుతుందని ఆయన అన్నారు. జామియా మసీద్ కమిటీ ఆధ్వర్యంలో మక్తల్ ఎమ్మెల్యే, డాక్టర్ వాకిటి శ్రీహరి, పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి, కేశం నాగరాజుగౌడ్, ఆత్మకూర్ సిఐ, శివకుమార్, అమరచింత ఎస్సై, సురేష్ లను శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిసిసి జిల్లా కార్యదర్శి, అయూబ్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బాలకృష్ణారెడ్డి, మాజీ ఎంపీటీసీలు, మహంకాళి విష్ణు, తిరుమలేష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు, అరుణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, కేజీ మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్, మండల అధ్యక్షుడు, పోసిరి విష్ణు, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు, హనుమంతు నాయక్, శ్యామ్, తౌఫిక్, అశు, రాకేష్ గౌడ్, హరీష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.


సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న ప్రారంభిస్తున్న మక్తల్ ఎమ్మెల్యే

## ఊరుకొండ పేట ఘటన అత్యంత బాధాకరం

**బిజెపి మహిళా మోర్చా మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షురాలు సాహితి రెడ్డి**

**జడ్చర్ల , మార్చి 31, ప్రభాతవార్త:** మహబూబ్నగర్ నియోజకవర్గం ఊరుకొండ మండలం లోని ఆంజనేయ స్వామి ఆలయంలో ఆదివారం తెల్లవారుజామున భూత్పూరు మండలానికి చెందిన ఓ మహిళపై సామూహిక అత్యాచారం జరగడం అత్యంత బాధాకరమైన విషయం అని బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు బి సాహితీ రెడ్డి అన్నారు. తెలిసిన వారితో కలిసి ఊర్కొండ పేట ఆంజనేయస్వామి దర్శనానికి వచ్చిన ఆమెను పాశవికంగా సామూహిక అత్యారానికి పాల్పడడం జరిగినట్లు తెలిసిందని నిందితులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని ఆమె డిమాండ్ చేశారు. మద్యం మత్తులో ఎనిమిది మంది తన సహచరుడిగా ఉన్న వ్యక్తికి బంధించి మహిళపై లైంగిక దాడికి ఒడిగట్టిన నిందితులను అత్యంత కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఆలయాల వద్ద కూడా మహిళల కు రక్షణ లేకుండా పోతుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఆలయాల వద్ద గట్టి పోలీసు భద్రత ఏర్పాటు చేయాలని కోరారు. ఈ ఘటనపై నాగర్ కర్నూలు జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ ప్రత్యేక శ్రద్ధ వహించి నిందితులకు తగిన శిక్ష పడేలా చూడాలని కోరారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

## ఘనంగా ఆల శ్రీకాంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**- శుభాకాంక్షలు తెల్పిన మాజీ ఎమ్మెల్యే ఆల,మాజీ మున్సిపల్ చైర్మన్ బస్వరాజ్‌గౌడ్**

**భూత్పూర్, మార్చి 31, ప్రభాతవార్త :** బీఆర్ఎస్ యువనాయకుడు భూత్పూర్ మండలం అన్నాసాగర్ గ్రామానికి చెందిన మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సోదరుడు ఆల శ్రీకాంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం భూత్పూర్ పట్టణ కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. అంతకు ముందు అన్నాసాగర్‌లో మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి తన సోదరుడైన ఆల శ్రీకాంత్‌రెడ్డికి ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం భూత్పూర్ పట్టణ కేంద్రంలోని జాతీయ రహదారి కూడలిలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు బాణా సంచాలు పేల్చి సంబరాలు నిర్వహించారు. జన్మదిన వేడుకల్లో భాగంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించి బీఆర్ఎస్ అధ్యక్షుడు సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ క్యాంప్ కార్యాలయానికి వెళ్లి అక్కడే కేక్ కట్ చేసి పరస్పరం స్వీట్లు పంచిపెట్టుకుని సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు, మాజీ మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, సింగిల్ విండో చైర్మన్ కదిరే అశోక్‌రెడ్డితో పాటు నాయకులు సత్తూర్ నారాయణగౌడ్, టి మురళిధర్‌గౌడ్, తూము శ్రీనివాస్‌రెడ్డి, కరివెన బాల్‌రెడ్డి, ఆకుల వెంకటయ్య, గడ్డం యాదయ్య, గడ్డం రాములు, గడ్డం ప్రేమ్‌కుమార్, ఆగిరి సత్యం, సత్తూర్ రాకేష్‌గౌడ్, సత్తూర్ సురేష్‌గౌడ్, అంజనేయులు నాయక్, రాము రాథోడ్, పులగుర్ల మల్లేష్, వడ్ల బ్రహ్మయ్య ఇతర నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు.


జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## పురాతన బావులను రక్షించాలని ఆందోళన

**జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేసిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ సరిత తిరుపతయ్య**

**గద్వాల, మార్చి 31 ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ గతంలో లింగంబావి, చుక్కమ్మ బావులను సంరక్షించిందని, అదే కోవలో నేడు మేము కాపాడుతామని గద్వాల ప్రజలకు హామీ సరిత తిరుపతయ్య హామీ ఇచ్చారు. జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్ కు జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గం ఇంచార్జీ సరిత తిరుపతయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ బి.ఎస్. కేశవ్ తో కలిసి సరిత తిరుపతయ్య గద్వాల కొత్తబావిపై గత కొన్ని రోజుల నుండి రగడ జరుగుతున్న నేపథ్యంలో నేడు కలెక్టర్ ను కలిసి వినతిపత్రం అందజేసిసారు. కొందరు వ్యక్తులు కాంగ్రెస్ పార్టీ వ్యక్తులే ప్రమేయం ఉందని బయట ఊహగనాలు వస్తున్న నేపథ్యంలో మా పార్టీ అలాంటి వ్యక్తులను సపోర్ట్ చేయదని గద్వాల అభివృద్దే మా ధ్యేయం అన్నారు. కొత్తబావిని యదా, విధి పరిస్థితికి తీసుకువస్తానని గద్వాల ప్రజలు ఎవరు కూడా అధైర్యపడవద్దని ఆమె భోరోసా ఇచ్చారు. ప్రజల సొమ్ము దుర్వినియోగం అక్రమాలకు పాల్పడితే ఎంతటి వారినైనా కాంగ్రెస్ పార్టీలో ఉపేక్షించే ప్రసక్తి లేదన్నారు. కలెక్టర్ బి.ఎం.సంతోష్ సానుకూలంగా స్పందిస్తూ రెండు, మూడు, రోజుల్లో సెలవు దినాలు ముగిసిన వెంటనే పురాతన బావుల సంరక్షణ కల్పిస్తూ ప్రభుత్వ ఆస్థులను కాపాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో గద్వాల పట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఇసాక్, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, డిటిడిసి నర్సింహులు, అల్వాల రాజశేఖర్ రెడ్డి, భాస్కర్ యాదవ్, పాతపాలెం ఆనంద్ గౌడ్, టిఎన్ఆర్ జగదీష్, డి.ఆర్.శ్రీధర్, కోటేష్, లత్తిపురం వెంకట్రామిరెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఆర్.తిరుమలేష్, దడవాయి నర్సింహులు, కొండపల్లి రాఘవేంద్ర రెడ్డి, మోహన్ రావు, బి.ఆర్.ఇమ్మనేయిల్, ధరూర్ రవి, కృష్ణయ్య యాదవ్, బంగి నవీన్, గోవింద్, అయ్యప్ప, రాజు తదితరులు ఉన్నారు.


కొత్తబావిని రక్షించాలని జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న జడ్పి మాజీ చైర్మన్ సరిత తిరుపతయ్య

## భూత్పూర్,అమిస్తాపూర్‌లలో చలివేంద్రాల్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**భూత్పూర్, మార్చి 31, ప్రభాతవార్త :** వేసవిలో ప్రజలు, బాటసారుల దాహార్తిని తీర్చేందుకు భూత్పూర్ పట్టణ కేంద్రం, అమిస్తాపూర్‌లలో ఏర్పాటు చేసిన చలివేంద్రాలను దేవరకద్ర ఎమ్మెల్యే గవినోళ్ల మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్) ప్రారంభించారు. పండుగ రోజున భూత్పూర్, అమిస్తాపూర్‌లకు వచ్చిన ఎమ్మెల్యే జీఎంఆర్‌ను కాంగ్రెస్ నాయకులు పూలమాలలు, శాలువలతో ఘనంగా సత్కరించారు. భూత్పూర్ పట్టణ కేంద్రంలో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహింప బడుతున్న చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ వేసవిలో ప్రయాణికులు, బాటసారులు వందల సంఖ్యలో భూత్పూర్ బస్టాండ్ కూడలికి చేరుకుంటారని, ఇలాంటివారి దాహార్తిని తీర్చేందుకు ఇలాంటి చలివేంద్రాలు ఎంతో ఉపకరిస్తాయని పేర్కొన్నారు. చలివేంద్ర నిర్వహణకు సహకరిస్తున్న మున్సిపల్ కమిషనర్ నూరుల్ నజీబ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్‌లతో పాటు ఉచితంగా తాగునీటిని అందిస్తున్న బీసీకాలనీ వాటర్‌ప్లాంట్ యజమాని ధనుంజయ్ యాదవ్, ఎండి మజహర్‌లను ఎమ్మెల్యే జీఎంఆర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రేకులపాటి భూపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి లిక్కి విజయ్‌కుమార్‌గౌడ్‌లతో పాటు నాయకులు హరియా నాయక్, ఆగిరి రవి, రావులపల్లి నర్సింహులు, లాలు నాయక్, బోరింగ్ నర్సింములు, గడ్డం ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.



అమిస్తాపూర్‌లో చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జీఎంఆర్

**అమిస్తాపూర్‌లో..**

భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని అమిస్తాపూర్‌లో కాంగ్రెస్ నాయకుడు స్వర్గీయ కెంద్యాల వెంకటేష్ జ్ఞాపకార్థం పట్టణ యువకులు, గ్రామస్తులు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే జీఎంఆర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆగిరి రవి, కొరె పవన్, శివరాములు, మహిళా నాయకురాలు పద్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శించిన ఆర్యవైశ్య నేతలు

**కల్వకుర్తి, మార్చి 31 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని సుభాష్‌నగర్ కాలనీకి చెందిన మారం రాకేష్ సోదరుల వ్యాపార సముదాయం సోమవారం వేకువజామున 3 గంటల ప్రాంతంలో అగ్ని ప్రమాదానికి గురైంది. ఈ దుర్ఘటనలో దాదాపు రూ.50 లక్షల ఆస్తి నష్టం సంభవించింది. ఈ అగ్ని ప్రమాదంలో మారం రాకేష్ నిర్వహిస్తున్న ఎమ్.ఎస్ సొల్యూషన్‌లో ఉన్న కంప్యూటర్ సామాగ్రి లాప్టాప్‌లతో పాటు అమ్మకానికి ఉంచిన కంప్యూటర్ సామాగ్రి మొత్తం పూర్తిగా దగ్ధమైంది. వారి సోదరుడు రాఘవేందర్ నిర్వహించే గానుగ మిషన్లు పూర్తిగా దెబ్బతినడంతో మారం సోదరుల వ్యాపారం పూర్తిగా దెబ్బతిన్నదని పలువురు పేర్కొన్నారు. సమాచారం తెలుసుకున్న ఆర్యవైశ్య మహాసభ నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆర్యవైశ్య మహాసభ విద్యా కమిటీ చైర్మన్ మిడిదొడ్డి శ్యాంసుందర్ కల్వకుర్తికి విచ్చేసి జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణతో కలిసి మొదట ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని కలిసి బాధిత కుటుంబానికి జరిగిన నష్టాన్ని వివరించి వారికి అండగా నిలవాలని కోరారు. అనంతరం రాకేష్, రాఘవేందర్‌లను ఆర్యవైశ్య మహాసభ సభ్యులు పరామర్శించారు. సంఘం సంఘం తరుపున అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని భరోసా కల్పించారు. పరామర్శించిన వారిలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి కలిమిచెర్ల రమేష్, నాగర్‌కర్నూల్ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జూలూరు రమేష్‌బాబు, జిల్లా సంఘం కోశాధికారి శివ్వ జగదీశ్వర్, అదనపు కార్యదర్శి శ్రీధర్, మండల మహాసభ అధ్యక్షుడు గంధం ప్రసాద్, పట్టణ అధ్యక్షులు రాజశేఖర్, జిల్లా ప్రచార కార్యదర్శి మిర్యాల రాజయ్యతోపాటు ఆర్యవైశ్య ప్రముఖులు తదితరులు ఉన్నారు.


బాధిత కుటుంబానికి అండగా నిలువాలని ఎమ్మెల్యేను కోరుతున్న జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ

## ఏప్రిల్ 26న నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో బిఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో మహనీయుల జాతర

**కల్వకుర్తి, మార్చి 31 ప్రభాతవార్త:** నూటికి 93 శాతంగా ఉన్న బహుజనులకు రాజ్యాధికారమే లక్ష్యంగా మహనీయుల జాతర కార్యక్రమం నిర్వహిస్తున్నామని బిఎస్పీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంతటి నాగన్న తెలిపారు. బహుజన సమాజ్ పార్టీ(బిఎస్పీ) ఆధ్వర్యంలో ఏప్రిల్ 26న నిర్వహించనున్న మహనీయుల జాతర గోడ పత్రికను సోమవారం పాలమూరు చౌరస్తాలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి బిఎస్పీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంతటి నాగన్న ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు గడుస్తున్న రిజర్వేషన్ నియోజకవరాల్లో తప్ప, జనరల్ నియోజకవర్గాల్లో బహుజనులకు ప్రాతినిధ్యం పెద్దగా లేదనీ విమర్శించారు. ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ సీట్లతో పాటు రాష్ట్రంలో ముఖ్యమంత్రి దేశంలో ప్రధానమంత్రి పీఠంపై బహుజనులు కూర్చుంటేనే బహుజనులకు అవసరమైన చట్టాలు, కేంద్ర రాష్ట్ర బడ్జెట్లో అవసరమైనన్ని నిధులు వస్తాయని పేర్కొన్నారు. అధికారం ఆధిపత్య వర్గాల చేతుల్లో ఉన్నన్ని రోజులు బహుజనులు స్కీంల కోసమే వేచి చూడాలని అన్నారు. అధిపత్య వర్గాల నాయకులు ఏమో స్కాంలు చేస్తూ, అధికార మార్పిడి చేసుకుంటూ ఉంటారని దుయ్యబట్టారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఏప్రిల్ 26న జరిగే మహనీయుల జాతరకు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ మరియు అగ్రకుల పేదలు పెద్ద ఎత్తున్న హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ రాష్ట్ర మెంబర్ వర్కాల ధనుంజయ్, జిల్లా ఇంచార్జ్ పృధ్వీరాజ్, జిల్లా అధ్యక్షులు బోనాసి రాంచందర్ అడ్వకేట్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ హర్ష ముదిరాజ్, అసెంబ్లీ ఇంచార్జ్‌లు ఎట్టి ఆంజనేయులు, రమేష్, అసెంబ్లీ అధ్యక్షులు ధన్నారం బాలు, సోషల్ మీడియా ఇంచార్జ్ నర్సింహ్మ, మహేష్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.



మహనీయుల జాతర గోడ పత్రికను ఆవిష్కరిస్తున్న దృశ్యం

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఆయిల్ మిల్లు పూర్తిగా దగ్ధం

**- సుమారు రూ.50 లక్షల ఆస్తి నష్టం - సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే**

**కల్వకుర్తి, మార్చి 31 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని సుభాష్‌నగర్‌కు చెందిన అప్న బజార్ గానుగ ఆయిల్ మిల్లు, రాకేష్ ఎమ్ఎస్ సోల్యూషన్ కంప్యూటర్ ల్యాప్ టాప్ షాపు మధ్య రాత్రి సూమరు 2,3 గంటల ప్రాంతంలో విద్యుత్ ప్రమాదానికి గురై పూర్తిగా కాలిపోయింది. ఎమ్ఎస్ సోల్యూషన్‌లోని కంప్యూటర్ ల్యాప్‌టాప్స్, కొత్త ల్యాప్ ట్యాప్‌లు, కంప్యూటర్ విడి భాగాలు, ఇతరులు మరమ్మత్తు కొరకు ఇచ్చిన కంప్యూటర్, ల్యాప్ టాప్ సామాన్లు, సామగ్రి, మరియు అతని సోదరుడు రాఘవేందర్ నూనే గానుగ ఆయిల్ మిల్లు, మిషన్లు, సామగ్రి పూర్తిగా కాలీ బూడిదయ్యింది. సుమారు రూ.50 లక్షల వరకు అస్థి నష్టం వాటిల్లిందని బాదితులు తెలిపారు. మధ్య రాత్రి చుట్టూ ప్రక్కల వారు మంటలు పోగను చుసి పోన్ చేయడంతో బాధితులు వేంటనే విద్యుత్ సబ్ స్టేషన్‌కు, ఫైర్ ఇంజన్ పోన్ చెయ్యగా అప్పటికే పెద్ద ఎత్తున మంటలు ఎగిసి పడటంతో జరగాల్సిన నష్టం పూర్తిగా జరిగిపోయందని బాధితులు పేర్కొన్నారు. విద్యుత్ ప్రమాద సంఘటన సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని జరిగిన విషయంపై బాధితులను అడిగి తెలుసుకున్నారు. తనవంతు సహకారం అందిస్తానని చెప్పారు బాధితులను పరామర్శించారు. అయన వెంట పొల్యూషన్ బోర్డ్ సభ్యులు ఠాకూర్ బాలాజీ సింగ్, మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ తదితరులు ఉన్నారు.


ప్రమాదంలో కాలిపోయిన కంప్యూటర్ సామాగ్రిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి

## ఉద్యమాల నేలపైన మరో యుద్ధమే చేయాలి..!

**బిజినేపల్లి, మార్చి 31 ప్రభాతవార్త:** అమరుల ఆశయ సాధనలే రేపటి బహుజన రాజ్యంలో నిజమయ్యేలా ఉద్యమాల నేలపైన మరో యుద్ధమే చేయాలని దళిత బహుజన సంఘాల రాష్ట్ర నాయకులు మంగి విజయ్ అన్నారు. ఈనెల 9న మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహా ఆవిష్కరణకు సంబంధించిన ఏర్పాట్లను సోమవారం దళిత బహుజన సంఘాల నాయకులు పరిశీలించారు. అణగారీన వర్గాలకు అధికారం దక్కాలంటే పల్లే పల్లేలో బహుజన జెండా ఎగరేయాలని మంగి విజయ్ కోరారు. జిల్లా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గంగనమోని కిరణ్ మాట్లాడుతూ జాతులు ఒక్కటి అయ్యి వేల యేండ్ల బానిసత్వం పోయి దేశంను ఏలేలా పల్లే పల్లేలో బహుజన జేండా ఎగరేద్దాం అని కోరారు. ఊరురా దండు కట్టి విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమానికి ఉద్యమ కాగడలతో తరలిరావాలని కోరారు. పిఎసిఎస్ చైర్మన్ నాయినోళ్ళ బాల్ రాజు గౌడ్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజలంతా జ్యోతిరావు పూలే విగ్రహా ఆవిష్కరణకు హాజరయ్యేలా గ్రామాల్లో ప్రచారం చేపట్టాలని సూచించారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పూలే దంపతులు తమ జీవితాలనే త్యాగం చేసిన పుణ్య దంపతులని అలాంటి మహాత్ముడు పూలే విగ్రహా ఆవిష్కరణను పండుగలా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు చిత్తశుద్దితో పనిచేద్దామని కోరారు. మండల బీసీ కమిటీ నాయకులు, పూలే విగ్రహా ఆవిష్కరణ కమిటి నాయకులు సమన్వయంతో ముందుకు సాగుదామని విగ్రహా ఆవిష్కరణ కమిటి అధ్యక్షుడు అంతటి రాజేందర్ గౌడ్ పిలుపునిచ్చారు. బుధవారం ఎంజెఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించే విగ్రహావిష్కరణ సమన్వయ కమిటీ సమావేశానికి అన్ని గ్రామాల బీసీ సంఘాల నాయకులు, దళిత బహుజన సంఘాల సభ్యులు హాజరు కావాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యకుడు మిద్దె రాములు, మత్స్యకార సహకార సంఘం మండల అధ్యక్షుడు తుమ్మల అల్లోజి, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యకుడు భగవంత్ గౌడ్, బీసీ సంఘం మండల అధ్యక్షుడు సత్యశీల సాగర్, శాలివాహన సంఘం జిల్లా అధ్యక్షుడు ఊర్కొండ రఘుబాబు, డీసీసీ ఉపాధ్యకుడు బంగారి పర్వతాలు, నరేందర్‌గౌడ్, బీఎస్పీ మండల అధ్యక్షుడు పానుగంటి రాంచందర్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు దశరథం, ఉపన్న గంగనమోని రాములు, అనిల్‌గౌడ్, బీసం గోపాల్, జి.వెంకటయ్య, సట్ల కృష్ణయ్య, చిన్నయ్య, సత్యనారాయణ తదితరులు ఉన్నారు.


జ్యోతిరావు పూలే విగ్రహా ఆవిష్కరణ ఏర్పాట్లను పరిశీలిస్తున్న దళిత బహుజన సంఘాల నాయకులు

### కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కలిసిన జిల్లా బీజేపీ అధ్యక్షుడు రామాంజనేయులు

**గద్వాల, మార్చి 31 ప్రభాతవార్త :** సోమవారం హైదరాబాద్ లో రాష్ట్ర బిజెపి పార్టీ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జీ.కిషన్ రెడ్డిని గద్వాల జిల్లా బీజేపీ అధ్యక్షుడు రామాంజనేయులు కలిసి పుష్ప గుచ్చం అందించారు. సోమవారం హైదరాబాద్ లో బీజేపీ కేంద్ర కార్యాలయంలో జిల్లా అధ్యక్షుల పదాధికారుల సమావేశంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు, బొగ్గు గనుల కేంద్ర శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మర్యాద పూర్వకంగా మంత్రి కిషన్ రెడ్డికి జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షుడు టి.రామాంజనేయులు కలిశారు.

### నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

**ఆత్మకూరు, మార్చి 31 ప్రభాతవార్త :** మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నేడు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయునట్లుగా మండలంలోని తిప్పడంపల్లి ఆరోగ్య కేంద్రం సూపర్వైజర్ సురేందర్ గౌడ్ విలేకరులకు తెలిపారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు కొనసాగరం ఉన్న ఉచిత కంటి వైద్య శిబిరానికి ఉమ్మడి ఆత్మకూరు మండలంలోని ఆయా గ్రామాల ప్రజల సద్వినియోగం చేసుకోవాలని 50 సంవత్సరాలకు పైబడిన వారికి అవసరమైన పరీక్ష నిర్వహించి ఆపరేషన్ అవసరమైన నేపథ్యంలో మహబూబ్‌నగర్ కేంద్రానికి తరలించి ఉచితంగా నిర్వహించినట్లుగా ఆయన తెలిపారు.

### ఉత్సాహంగా ఎడ్ల గిరక పోటీలు

**ఆత్మకూరు, మార్చి 31 ప్రభాతవార్త :** ఆత్మకూరు మండలంలోని పిన్నంచర్ల గ్రామంలో గత రెండు రోజులుగా ఉగాది పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని రైతులను ఉత్తేజపరిచే విధంగా ఎడ్లగిరక పోటీలను నిర్వహిస్తున్నారు. గ్రామ మాజీ సర్పంచ్ మచ్చేందర్ గౌడ్ నేతృత్వంలో కొనసాగుతున్న ఎడ్లగిరక పోటీలను గ్రామ ప్రజలంతా కలిసి ఉత్సాహంగా నిర్వహించుకోవడం విశేషం ప్రతి సంవత్సరం ఉగాది పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని రైతులు ఏకతాటిపై నిలిచే విధంగా పోటీలు నిర్వహిస్తున్నట్లుగా మచ్చేంద్ర గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులతో పాటుగా ప్రముఖులు రాములు, శ్రీనివాసులు వెంకటేష్ తదితరులతో పాటుగా రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే ఆరోగ్యం కోసం ప్రత్యేక పూజలు

**ఉప్పునుంతల, మార్చి 31 ప్రభాతవార్త :** అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ ఆరోగ్య పరిస్థితి మెరుగుపడి త్వరగా ప్రజల్లోకి రావాలని కోరుతూ సోమవారం మండలంలోని అయ్యవారిపల్లి గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జిల్లెల్ల జగత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 100 కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జిల్లెల్ల జగత్ రెడ్డితో పాటు మాజీ సర్పంచ్ యాదిరెడ్డి ఊర్మిళ, నరేందర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, బురం నరేష్, యాదయ్య, కొండల్, బసవయ్య, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

### జర్నలిస్టుకు పరామర్శ..

**మక్తల్, మార్చి31 ప్రభాతవార్త:** మక్తల్ పట్టణానికి చెందిన జర్నలిస్టు, లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు బి. అంబదాస్ రావు ఇటీవల అనారోగ్యానికి గురై శస్త్ర చికిత్స చేయించుకున్నారు. ఈ మేరకు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి. నరసింహ గౌడ్ సోమవారం అంబదాస్ రావు నివాసానికి చేరుకొని ఆయనను పరామర్శించారు. అనంతరం యోగక్షేమాలు తెలుసుకొని ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని సూచించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జుట్ల చిన్న హనుమంతు, నాయకులు జుట్ల శంకర్, బండారి ఆనంద్, అశోక్‌గౌడ్, బండారి రవి, బండారి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

### మజీద్ అభివృద్ధి పనులకు సహకరించిన దాతలకు ఘనంగా సన్మానం

**ఉప్పునుంతల, మార్చి 31 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని మజీద్ ఏ. యూసఫ్ అభివృద్ధి పనులకు సహకరించిన దాతలకు రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ఘనంగా సన్మానించారు. ఉప్పునుంతల గ్రామానికి చెందిన మజీద్ ఇమామ్ అబ్దుల్ గఫార్ తనయుడు మహమ్మద్ ముస్తఫా రెండు లక్షల రూపాయలతో ముస్లిం సోదరుల సౌకర్యార్థం మజీద్ ముందరి భాగం విస్తరించి రేకుల షెడ్డును వేయించారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా ప్రార్థనా మందిరమైన మసీదుకు పెయింట్ వేయించిన ఆర్టీసీ డ్రైవర్ మొహమ్మద్ మజీద్‌ను , పెయింటింగు తదితర పనులకు సహకరించిన జిలాని, మస్తాన్‌లను ముస్లిం సోదరులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. వీరి సేవలు అభినందనీయమని పలువురు కొనియాడారు. మన్సూర్ ఖాన్, బషీర్, సయ్యద్, నజీర్ భాష, ఇస్మాయిల్ ,మహబూబ్, హబీబ్ తదితరులు పాల్గొన్నారు

### అమరచింతలో ట్రాక్టర్ రివర్స్ పోటీలు

**అమరచింత, మార్చి31 ప్రభాతవార్త:** ఉగాది పండుగ పురస్కరించుకొని సోమవారం అమరచింత మండల కేంద్రంలోని నిర్వహించిన ట్రాక్టర్ రివర్స్ పోటీలు విజయవంతంగా ముగిశాయి. ట్రాక్టర్ రివర్స్ పోటీలలో మొదటి విజేతగా మండలంలోని పాము రెడ్డి పల్లె గ్రామానికి చెందిన మహేష్ కు రాకేష్ గౌడు 5016 అందజేశారు. అలాగే రెండో బహుమతి మస్తీపూర్ గ్రామానికి చెందిన ప్రవీణ్ కు బిజెపి నాయకులు మంగా ఆంజనేయులు 3016 అందజేశారు. అలాగే మూడవదిగా అమరచింత పట్టణానికి చెందిన ఆంజనేయులు 2016 జింక రవి అందజేశారు. ఈ కార్యక్రమంలో బొగ్గు రఘుతో పాటు నిర్వాహకులు భారీగా పాల్గొన్నారు.

### గురుకుల ప్రవేశ పరీక్షలో రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించిన ప్రగతి స్కూల్ విద్యార్థి

**శ్రీరంగాపూర్, మార్చి 31 ప్రభాతవార్త :** గురుకుల ప్రవేశ పరీక్ష ఫలితాల్లో శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని ప్రగతి విద్యాలయం స్కూల్ విద్యార్థి పద్మ టైలర్ కురుమన్న కుమారుడైన దొంతరమోని యశ్వంత్ 94మార్కులు తెచ్చుకుని రాష్ట్రస్థాయిలో 183వ ర్యాంకు సాధించినట్లు పాఠశాలకరస్పాండెంట్ కే.సత్యం తెలిపారు. రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించి పాఠశాలకు మంచి పేరు తెచ్చారని పాఠశాల ఉపాధ్యాయులు, కరస్పాండెంట్ కె. సత్యం అభినందించారు.

### మారెమ్మవ్వ జాతర గోడ పత్రికను ఆవిష్కరించిన మాజీ జడ్పీటిసి లక్ష్మారెడ్డి

**మక్తల్ టౌన్, మార్చి 31 ప్రభాతవార్త:** మాగనూరు మండలంలోని, బైరంపల్లి గ్రామంలోఏప్రిల్ 8న జరుగబోయే మారెమ్మవ్వ జాతర మహోత్సవానికి గోడ పత్రికను మాజీ జడ్పీటీసీ గవినోళ్ల లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గడ్డంపల్లి హనుమంతు ,రాములు, రామ్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆనంద్ కుర్వ శేఖర్, పూజారి మహదేవ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

### పెబ్బేరు నూతన ఎస్సైగా యుగంధర్ రెడ్డి

**పెబ్బేరు, మార్చి 31 ప్రభాతవార్త :** పెబ్బే ర్ పట్టణంలో సోమవారం నూతన ఎస్సైగా యుగంధర్ రెడ్డి బాధ్యతలు స్వీకరిం చారు. పెద్ద మందడి నుంచి పెబ్బేర్ ట్రాన్స్ఫర్ అయినట్లు తెలియజేశారు. ప్రస్తుతం ఇక్కడ పనిచేస్తున్న ఎస్సై హరి ప్రసాద్ రెడ్డి వీఆర్ అటాచ్ చేశారు. పెబ్బేరు మండల ప్రజలు 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటానని ఏదైనా అవసరం ఉంటే స్వయంగా కలవచ్చు అని తెలియజేశారు. పెబ్బేరు మండలాన్ని నేరరహితం మండలంగా నిలుపుతానని దానికి ప్రజలు సహకరించాలని యుగంధర్ రెడ్డి తెలిపారు.

